చంచల్‌గూడ మహిళా జైలులో వేసిన ముగ్గులను పరిశీలిస్తున్న హైకోర్టు న్యాయమూర్తి రాధారాణి, జైళ్లశాఖ డీజీ డాక్టర్ సౌమ్య మిశ్రా

హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో మహిళా సిబ్బందిని శాలువా కప్పి సన్మానిస్తున్న సీఐ నాగరాజు గౌడ్, ఎస్ఐ వెంకట్‌రెడ్డి, తదితరులు

మహిళా సాధికారతతోనే సమాజాభివృద్ధి

● మహిళలు స్వశక్తితో ఎదగాలి ● ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

సైదాబాద్, మార్చి 8 : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా చంచల్‌గూడ మహిళా జైలులో నిర్వహించిన కార్యక్రమానికి హైకోర్టు న్యాయమూర్తి రాధారాణి, జైళ్ల శాఖ డీజీ డాక్టర్ సౌమ్యమిశ్రా ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయమూర్తి రాధారాణి మాట్లాడుతూ మహిళా ఖైదీలకు విద్య నైపుణ్యాభివృద్ధి, మానసిక మద్దతును అందించడంలో జైళ్ల శాఖ చేస్తున్న కృషిని ప్రశంసించారు. జైళ్ల శాఖ డీజీ డాక్టర్ సౌమ్య మిశ్రా మాట్లాడుతూ జైళ్లు, జైలు వ్యవస్థను సంస్కరించడం, మహిళా ఖైదీల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని నిరంతరం కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు.

● బడంగ్‌పేట్: మీర్‌పేట్ కార్పొరేషన్‌లో బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు జమాల్ పూర్ సునీత ఆధ్వర్యంలో జిల్లెలగూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. మాజీ కార్పొరేటర్లు మేకల విజయ లక్ష్మి, ధనలక్ష్మి, పద్మమ్మ, మహిళా నేతలు విజయ లక్ష్మి, లలిత, నిర్మల, మాధవి, లత, గీత, పద్మ, బిందు,ప్రమిద, మణెమ్మ పాల్గొన్నారు.

● మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు అర్కల కామేశ్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ అనిల్ కుమార్ యాదవ్, మాజీ కోఆప్షన్ సభ్యులు రజాక్, బాలరాజులు మహిళలను ఘనంగా సత్కరించారు.

● మహిళలు వంటింటికే పరిమితం కాకుండా అన్ని రంగాలలో రాణించినప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని మాజీ మేయర్ పారిజాత నరసింహారెడ్డి అన్నారు.

● ఎల్బీనగర్: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని కొత్తపేట కార్పొరేటర్ పవన్ కుమార్ అన్నారు. కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ కార్యాలయంలో కార్పొరేటర్ పవన్ కుమార్ సహకారంతో బీజేపీ డివిజన్ అధ్యక్షుడు రాజేశ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు.

● సైదాబాద్: ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలోని చంపాపేట శ్రీ త్రివేణి పాఠశాలలో మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐఎస్ సదన్ డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేత ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణా రవీందర్ రెడ్డి పలువురు మహిళలను ఘనంగా సన్మాంచి, మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

● మలక్ పేట: మలక్‌పేటలోని హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో అధికారులు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్‌ను, సిబ్బందిని ఘనంగా సన్మానించారు.

● హస్తినాపురం : మహిళల కృషి లేకపోతే కుటుంబమే కాదు, సమాజం కూడా అభివృద్ధి సాధించలేదని హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ అన్నారు. హస్తినాపురం డివిజన్ వార్డు కార్యాలయంలో శనివారం మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు.

● వనస్థలిపురం: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని వనస్థలిపురం, హస్తినాపురం, బీఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లలో నిర్వహించారు.

లయన్స్‌క్లబ్ ఆఫ్ సవిత నగర్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. హస్తినాపురంలోని ఆర్‌కేఆర్ కాలనీలో క్లబ్ అధ్యక్షుడు చిల్లం శెట్టి గణేశ్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.

● మన్సురాబాద్: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శనివారం నాగోల్ డివిజన్ పరిధి శ్రీ సాయినగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పోచబోయిన గణేశ్‌యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మహిళలతో కలిసి ఆయన కేక్‌ను కట్ చేశారు.

● ఆర్కే పురం: సరూర్‌నగర్ డివిజన్ శ్రీశ్రీశ్రీ మైసమ్మ కాశీ వైద్యనాథ దేవాలయంలో పారిశుధ్య మహిళ కార్మికులకు దేవాలయం ఫౌండర్ ట్రస్టీలు, బేర బాలకిషన్, ఆకుల అరవింద్ కుమార్ ఆధ్వర్యంలో చీరలను అందజేశారు.

జిల్లాలగూడలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవంలో పాల్గొన్న మహిళా నేతలు

● మలక్ పేట : పట్టుదలతో మహిళలు అన్ని రంగాల్లో రాణించి, ఆర్థిక స్వావలంబనను సాధించాలని మూసారాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి మధుసూదన్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శాలివాహన వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం శాలివాహన నగర్ పార్కులో స్త్రీల సమస్యలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

● మలక్‌పేట: మహిళలు అన్ని రంగాల్లో ఆర్థిక స్వావలంబన సాధించినప్పుడే సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ఆయన పారిశుధ్య కార్మికులను సన్మానించి చీరలను, స్వీట్లను పంపిణీ చేశారు.

● హయత్‌నగర్: మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని శ్రీచైతన్య స్కూల్ దిల్‌సుఖ్‌నగర్ జోన్ ఏజీఎం సతీశ్ అన్నారు. శనివారం హయత్‌నగర్ బ్రాంచి (సాయి నగర్) శ్రీచైతన్య టెక్నో స్కూల్‌లో ఉపాధ్యాయులు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకొన్నారు. మహిళలకు పలు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేసి సన్మానించారు. శ్రీచైతన్య టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ అంజనీదేవి, ఆర్ఐ వెంకట్‌రెడ్డి, జోనల్ కోఆర్డినేటర్ రఘువంశీ, డీన్ రఘుపతి,సీ బ్యాచ్ ఇన్‌చార్జి సోమయ్య, ప్రైమరీ ఇన్‌చార్జి స్వరూపారాణి, ప్రీప్రైమరి ఇన్‌చార్జి మాధవి, ఏవో ప్రమోద్‌గౌడ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ మేయర్ పారిజాత నరసింహారెడ్డి

కార్పొరేటర్ శ్వేతకు మెమోంటోను అందజేస్తున్న పాఠశాల డైరెక్టర్ కర్ర గోవర్ధన్‌రెడ్డి, చైర్మన్ జిట్టా సురేందర్ రెడ్డి

మహిళా కార్మికులను సన్మానిస్తున్న కార్పొరేటర్ నవజీవన్



సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణారవీందర్‌రెడ్డిని సన్మానిస్తున్న మహిళలు

పారిశుధ్య కార్మికులకు చీరలు అందజేస్తున్న వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్

మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ చెకోలేకార్ లక్ష్మిని, పుష్కలత, మాధురిని సన్మానిస్తున్న గ్రేడ్1 కార్యదర్శి నరసింహారెడ్డి

మహిళల అభివృద్ధే దేశాభివృద్ధి

మలక్ పేట: మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణిస్తున్నప్పటికి, నేటికి మహిళలపై సమాజంలో వివక్షత కొనసాగుతూ ఉండటం బాధాకరమని జన శిక్షణ సంస్థ బోర్డు సభ్యురాలు, సామాజికవేత్త ఉషారాణి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని దిల్ సుఖ్ నగర్ లోని అనిబీసెంట్ మహిళా డిగ్రీ కళాశాలలో శనివారం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించడం ఎంతో గర్వంగా ఉందన్నారు. అనిబీసెంట్ కళాశాల కార్యదర్శి డాక్టర్ శ్యాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ మహిళ కుటుంబానికి వెన్నుముక లాంటిదని, కుటుంబాన్ని చక్కదిద్దడం పిల్లలను సద్గుణవంతులుగా పెంచడం, ఆశాజనకమైన గృహ వాతావరణాన్ని నెలకొల్పడంలో స్త్రీకి సాటి లేరని అన్నారు. ఈ కార్యక్రమంలో అనిబీసెంట్ మహిళా డిగ్రీ కళాశాల కార్యదర్శి డాక్టర్ శ్యాంసుందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ రాజవల్లి, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

బీఎన్‌రెడ్డినగర్‌లో ముద్దగౌని సతీశ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత వైద్య శిబిరం

హస్తినాపురంలో లయన్స్‌క్లబ్ ఆఫ్ సవితనగర్ ఆధ్వర్యంలో కార్మికులను సన్మానిస్తున్న నేతలు

పారిశుధ్య కార్మికులకు చీరలను అందజేస్తున్న బాలకిషన్, అరవింద్ కుమార్

వేడుకల్లో పాల్గొన్న శ్రీ సాయి నగర్ కాలనీ అధ్యక్షుడు పోచబోయిన గణేశ్ యాదవ్, మహిళలు

రాక్ టౌన్ కాలనీలో అంతర్జాతీయ మహిళా వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

కొత్తపేట డివిజన్ బీజేపీ కార్యాలయం లో మహిళా దినోత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్ పవన్ కుమార్

మహిళా దినోత్సవంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ సుజాత నాయక్

మాట్లాడుతున్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మి మధుసూదన్ రెడ్డి

అనిబీసెంట్ మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించిన వివిధ అంశాల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న జనశిక్షణ వేదిక బోర్డు సభ్యురాలు, సామాజిక వేత్త ఉషారాణి



హయత్‌నగర్ బ్రాంచ్ (సాయినగర్) శ్రీచైతన్య టెక్నో స్కూల్‌లో మహిళా దినోత్సవంలో పాల్గొన్న ఉపాధ్యాయులు

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

మన్సురాబాద్, మార్చి 8: ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తూ ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నానని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి తెలిపారు. మన్సురాబాద్ డివిజన్ హయత్ నగర్ పరిధి బాలాజీ నగర్ కాలనీలో రూ. 23 లక్షలతో నూతనంగా నిర్మించిన మహిళా భవనాన్ని కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి తో కలిసి శనివారం ప్రారంభించారు. మహిళా భవనం కోసం నిధులు మంజూరు చేసి నిర్మించినందుకు కాలనీవాసులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. అసంపూర్తిగా మిగిలిపోయిన డ్రైనేజీ ట్రంక్ లైన్, అంతర్గత యూజీడీ వ్యవస్థ, రోడ్ల నిర్మాణాలను చేపట్టాలని కాలనీవాసులు ఎమ్మెల్యేను కోరారు.

మహిళా భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డి, నాయకులు టంగుటూరి నాగరాజు, జక్కిడి రఘువీర్ రెడ్డి, చంద్రారెడ్డి, నాగార్జున రెడ్డి, కాలనీవాసులు మోహన్ రెడ్డి, కొండారెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

అన్ని డివిజన్లలో లోగోలను ఏర్పాటు చేస్తాం

పియదర్శిని పార్క్ వద్ద లోగోను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

ఎల్బీనగర్, మార్చి 8: ఎల్బీనగర్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో లోగోలను ఏర్పాటు చేసి పర్యాటక హంగులతో తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. శనివారం లింగోజిగూడ డివిజన్ పరిధిలోని ప్రియదర్శిని పార్క్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఐ లవ్ లింగోజిగూడ లోగో ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎ మ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ రాబోయే రోజుల్లో అన్ని డి విజన్లలో ఇటువంటి లోగోలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు,డివిజన్ల అధ్యక్షులు,కమిటీ సభ్యులు,ఉద్యమకారులు, మహిళలు పాల్గొన్నారు.

వృద్ధులకు సేవలు అభినందనీయం

వనస్థలిపురం, మార్చి 8 : వృద్ధాప్యంలో ఉన్నవారికి అండగా ఉండి సేవలందించడం అభినందనీయమని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. వనస్థలిపురంలోని రెడీ టు సర్వ్ ఫౌండేషన్ ఫ్రీ ఓల్డ్ ఏజ్‌హోమ్ లో ఆదివారం వైద్య పరికరాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. హాస్పిటలైజైన వారికోసం రెడీ టు సర్వ్ ఫౌండేషన్ ఉచితంగా పేషెంట్ ఆప్ అండ్ డౌన్ బెడ్స్, ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్స్, వీల్ చైర్స్, వాకర్స్ పూర్తి ఉచితంగా అందజేస్తున్నారు. నిరుపయోగంలో ఉన్న హాస్పిటల్ బెడ్స్ కానీ,వీల్ చైర్స్ కానీ,ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్స్ వారికి ఇస్తే వారు నలుగురికి ఉపయోగపడేలా చేస్తారన్నారు. రెడీ టు సర్వ్ ఫౌండేషన్ చైర్మన్ పెద్ద శంకర్, బతుకమ్మ ఫేమ్ హీరో విజయ్ భాస్కర్,భాస్కర్ సాగర్,సంపత్, నాగమోహన్, శ్రీదేవి, చేపూరి శంకర్, గద్దె విజయ నేత, ప్రకాశ్, విక్రమ్, గణేశ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

మలక్ పేట, మార్చి 8: ఔటర్ రింగ్ రోడ్డుపై పెద్ద గోల్కొండ తుక్కుగూడ మధ్యన ఎగ్జిట్ నంబర్ 14 వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో కుమారుడిని కోల్పోయిన మాజీ కార్పొరేటర్ తీగల సునరితారెడ్డి, అజిత్ రెడ్డి దంపతులను మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ శనివారం పరామర్శించారు. ఆయన వెంట మాజీ కార్పొరేటర్లు సామ ప్రభాకర్ రెడ్డి, జిన్నారం విఠల్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఆజం అలీ, పగిళ్ల నర్సింగ్ నరేశ్ తదితరులు ఉన్నారు.

ఫార్మా భూ బాధితుల సదస్సు జయప్రదం చేయాలి

కందుకూరు, మార్చి 8: ఫార్మా భూ బాధితుల సదస్సును విజయవంతం చేయాలని సీపీఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు దుబ్బాక రామచందర్ కోరారు . ఫార్మా భూ బాధితుల సమస్యల పరిష్కారం కోసం యాచారం మండల పరిధిలోని కుర్మిద్ద గ్రామంలో మంగళవారం జరిగే సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ శనివారం కు ర్మిద్ద ఆకుల మైలారం గ్రామాలలో ప్ర చా రం నిర్వహించారు. యాచారం , మేడిపల్లి నానక్ నగర్, తాటి పర్తి, కుర్మిద్ద గ్రామాలతో పాటు కందుకూరు ముచ్చర్ల, సాయిరెడ్డి గూడ, ఆకుల మైలారం, మిర్ఖాన్ పేట్ , ఉట్లపల్లి, సార్ల రావులపల్లి, గ్రామల రైతులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఫోర్త్ సిటీకి వెళ్లడానికి ఎన్నో మార్గాలు ఉన్నాయని రైతుల వద్ద 330 ఫీట్ల రోడ్డుకు బలవంతంగా భూములను తీసుకుంటున్నారన్నారు. రైతుల ప్రమేయం లేకుండా ప్రభుత్వం భూములను గుంజుకుంటుందని తెలిపారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ చేయడం రామ్ చందర్ జిల్లా కమిటీ సభ్యులు అంజయ్య, సీపీఎం కందుకూరు మండల నాయకులు శ్రీనివాస్ , కుమార్ నర్సింహ , గ్రామ నాయకులు కాళిదాస్, శ్రీరాములు ,కృష్ణ ,జం గయ్య, గణేశ్ పాల్గొన్నారు.

నిధుల కేటాయింపులో ప్రభుత్వం విఫలం

ఆర్కే పురం, మార్చి 8 : తన మీద నమ్మకంతో గెలిపించిన ప్రజల నమ్మకం వమ్ము కాకుండా నిరంతరం ప్రజలకు అందుబాటు లో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారంగా పని చేస్తున్నట్లు సరూర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి అంజన్ పేర్కొన్నారు. సరూర్నగర్ డివిజన్ భగత్ సింగ్ నగర్ లో కార్పొరేటర్ పర్యటించి స్థానిక ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అవసరం ఉన్న ప్రతి కాలనీలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ ముందుకు సాగుతున్నట్లు వెల్లడించారు. అభివృద్ధి విషయంలో రాజీ పడకుండా జీహెచ్ఎంసీ అధికారులను సమన్వయ పరుస్తూ ప్రణాళికబద్ధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ప్రతిరోజు కాలనీలో పర్యటిస్తూ స్థానికంగా నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి పాటు పడుతున్నామన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం కాలనీలా అభివృద్ధి కి నిధులు కేటాయించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు.

సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ శ్రీవాణి అంజన్

లయన్స్ క్లబ్ బలోపేతానికి కృషి

కందుకూరు, మార్చి 8 : లయన్స్ క్లబ్ బలోపేతానికి కృషి చేస్తానని లయన్ డాక్టర్ పి మహేంద్ర కుమార్ రెడ్డి తెలిపారు. 320 ఏ జిల్లా గవర్నర్‌గా ఆయన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇంటర్నేషనల్ డైరెక్టర్ బాబు రావు ,సునీల్ కుమార్, మల్టిపుల్ చైర్మన్ రెడ్డి కోటేశ్వరరావు సమక్షంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జిల్లా గవర్నర్ గా ఎన్నుకున్నందుకు లయన్స్ క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కార్యదర్శి తాళ్ల అంజయ్య, మండల అధ్యక్షుడు సురుసాని విఠల్‌రెడ్డి ,ప్రధాన కార్యదర్శి తీగల జగదీశ్వర్ రెడ్డి ,కోశాధికారి కుంచకూరి వెంకటేశ్వర్లు గుప్తా, వెంకట రంగారెడ్డి,రాంరెడ్డి, చెన్న కిషన్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, కిరణ్ కుమార్, పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మహేంద్ర కుమార్ రెడ్డి